ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 114
పేజీలు : 3

ఆదివారం, జనవరి 11, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## ప్రజల అభ్యున్నతికి

# ప్రభుత్వం కృషి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఏడాది లో మోడల్ గాఏదులాపురం

**టీ.మీడియా,జనవరి10, ఖమ్మం రూరల్:** పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డిఅన్నారు.మంత్రివర్యులు, శనివారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి బారుగూడెంలో 24 లక్షల 27 వేల రూపాయలతో, గొల్లగూడెంలో 37 లక్షల 20 వేల రూపాయలతో, నాయుడు పేటలో 44 లక్షల 50 వేల రూపాయలతో, నడిమితండ లో 77 లక్షల 10 వేల రూపాయలతో, జలగం నగర్ లో 29 లక్షల 30 వేల రూపాయలతో, ఆటోనగర్ లో 17 లక్షల 20 వేల రూపాయ లతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.అలాగే నాయుడు పేటలో 26 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ పనులను, మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద 7 లక్షల 40 వేల రూపాయలతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులకు, 24 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ అభివృద్ధి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ఏదులపురం మున్సిపాలిటీ 19వ వార్డు గొల్లగూడెంలో 42 కోట్ల 26 లక్షల రూపాయలతో 14 అభివృద్ధి పనులు, పెద్దతండ గ్రామపంచాయతీలో అభివృద్ధికి సుమారు 14 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు.గత పాలకుల హయాంలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాబోయే సంవత్సరం కాలంలో ఏదులాపురం మున్సిపాలిటీ ను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. మున్నేరు భారీ వరదల నేపథ్యంలో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వర్షాకాలం నాటికి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మిస్తామన్నారు. 20 ఏళ్లుగా ఆటోనగర్ ప్రాంతంలో మౌళిక వసతుల కల్పన లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారం రోజుల వ్యవధిలో మరో 2 రోడ్లు ఆటోనగర్ కు మంజూరు చేస్తామని, ప్రతి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని , ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే మూడు విడతలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకతీతంగా అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు ఎక్కడ అందుబాటు లో ఉన్నా కూడా పారదర్శకంగా పంపిణీ చేస్తామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెల నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అబశ్రీశ్రీ పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆర్ అండ్ బి ఎస్ ఈ యాకోబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

SUGUNA HOSPITAL
BEST CARE,BEST SERVICE
8883108108
జనవరి 10 నుండి 26 వరకు
ఉచిత OP
ఖమ్మం పట్టణ మరియు పరిసర
ప్రాంత ప్రజలకు గొప్ప శుభవార్త
ఇప్పుడు మన ఖమ్మం లోని
సుగుణ హాస్పిటల్ BK బజార్ వైరా రోడ్ నందు
ఎప్పుడు ఎక్కడ లేని విధంగా
Dr.Ch రమణ మూర్తి (రుమాటలజీ)... గారిచే
మన ఖమ్మం సుగుణ హాస్పిటల్
నందు ఉచిత OP చూడబడును
ది. 10-01-2026 నుండి
26-01-2026 వరకు



# మేడారంలో మూడు ఆసుపత్రులు

## 30 మెడికల్ క్యాంపులు

**టీ మీడియా, జనవరి 10 , ములుగు బ్యూరో :** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకుఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ... క్షేమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.50 పడకల ప్రధాన ఆసుపత్రి..జాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ... భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు.అత్యవసర సేవలకు 35 అంబులెన్సులుగుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను

మిగతా 3లో

# దారుణ హత్య

## కత్తులతో పొడిచి, గొంతుకోసి

**టి మీడియా, జనవరి 10 , ఖమ్మం:** ప్రమీల అనే వివాహిత మహిళను కత్తులతో పొడిచి అతి దారుణంగా హత్య చేసిన ఘటన ఖమ్మంనగరంలోని బ్రాహ్మణ బజార్ లో వెలుగు చూసింది. మోడెం ప్రమీల అనే వివాహిత కస్బాబజార్ సమీపంలోని ఓ బట్టల దుకాణంలో పనిచేస్తుంది. అయితే ఇటీవల ఆమె పని ముగించుకుని





మిగతా 3లో



## మెరుగైన నైపుణ్యాలతోనే యువతకు అవకాశాలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**టీ.మీడియా,జనవరి10, భద్రాద్రి కొత్తగూడెం:** వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూ పోతేనే యువత తమ భవిష్యత్తును అభివృద్ధి పథంలోకి తీసుకురాగలరని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో లెర్నెన్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే ఎంఆర్ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎన్ఎఫ్ఎస్ స్కీమ్ ద్వారా అప్రెంటిస్‌షిప్ శిక్షణతో పాటు, రేన్ (మద్రాస్) లిమిటెడ్ సంస్థ ద్వారా సిఎన్సి మిషన్లపై అప్రెంటిస్‌షిప్, బ్యాచిలర్/డిప్లొమా ఇన్--వోకేషనల్ కోర్సుల్లో రెండు సంవత్సరాల శిక్షణ కోసం నిర్వహించిన ఓరియెంటేషన్ ఉ సెలక్షన్ ప్రోగ్రామ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.



## శ్రీనిధి డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

### 42 మంది విద్యార్థులు ఎంపిక

**టీ.మీడియా,జనవరి10, మధిర :**లోని శ్రీనిధి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శ్రీనిధి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌ను పర్సోల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలో పాల్గొన్న అభ్యర్థులలో 42 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని పర్సోల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు అధికారికంగా తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ వై. అనిల్ కుమార్ నెహ్రూ గారు మాట్లాడుతూ,నిరుద్యోగ మహిళలకు ఇలాంటి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఆనందంగా ఉందని, మే నెలలో కూడా ప్రముఖ సంస్థలతో కలిసి మరిన్ని క్యాంపస్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని తెలిపారు.ఈ క్యాంపస్ డ్రైవ్ విజయవంతంగా జరగడంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది విశేషంగా కృషి చేసినట్లు పేర్కొన్నారు.



## 200 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

**టీ.మీడియా,జనవరి10, టేకులపల్లి:** టేకులపల్లి మండలంలోని దాసుతండా పంచాయితీ మంగళతండా సమీపంలో 200 క్వింటాల అక్రమ రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్, పౌరసరఫరాల విభాగం ఆధ్వర్యంలో శనివారం భారీగా రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.పేదలకు రేషన్ షాపుల ద్వారా అందాల్సిన బియ్యాన్ని కొందరు అక్రమంగా తరలిస్తున్నారనే వార్తల నేపథ్యంలో మంగళ తండా గ్రామంలో సోదాలు చేశాం. ఈ క్రమంలో సుమారు 200 క్వింటాల అక్రమ రేషన్ బియ్యం పట్టుకున్నామని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఎస్ఐ జి వెంకటకృష్ణ, పౌరసరఫరాల ఆర్ఐ ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. అయితే.. ఈ బియ్యం ఎవరివి? ఎక్కడికి తరలిస్తున్నారు? వంటి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సిసిఎల్ క్రికెట్ సీజన్ 2 విజేతగా కూనవరం..



**టీ.మీడియా,జనవరి10,చింతూరు:** నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో సంతపాకల క్రికెట్ గ్రౌండ్ నందు చింతూరు క్రికెట్ అసోసియేషన్(సి సి ఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రెజ్ బాల్(మ్యాచ్ బాల్ )క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 విజేతగా కూనవరం నిలిచింది.ఈ క్రికెట్ టోర్నీ ని ఐపిల్ తరహాలో చింతూరు డివిజన్ లో మంచి ప్రతిభ కనపరుస్తున్న క్రీడాకారులును వేలం వేసి ఎంపిక చేసుకుని చింతూరు లైన్స్, ఆర్ జె స్ట్రైక్ నిమ్మల గూడెం,యటపాక వారియర్స్, అడవి వెంకన్న గూడెం యారో, వీఆర్ పురం వారియర్స్, చాలెంజర్స్ యటపాక ,జంపు సి సి కుమ్మూరు,కూనవరం కింగ్స్ జట్లుగా విభజించి లీగ్స్ పద్ధతిలో ఈ టోర్నీ నిర్వహించగా కూనవరం కింగ్స్ , ఆర్ జే స్ట్రైక్స్ నిమ్మల గూడెం జట్లు ఫైనల్ కు చేరుకోగా ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచిన కూనవరం బౌలింగ్ ఎంచుకోగా మొదట బ్యాటింగ్ చేసిన ఆర్ జే స్ట్రైకర్ 16 ఓవర్లలో 97 పరుగులుచేసి ఆలౌట్ అవ్వడంతో 98 పరుగుల లక్ష్యచేదనతో బ్యాటింగ్ దిగిన కూనవరం జట్టు 14.2 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి సి పి ఎల్ టోర్నీ సీజన్ 2 విజేత గా నిలిచింది. టోర్నీ ఫైనల్ లో బౌలింగ్ లో రాణించిన రామకృష్ణ దొర 3 ఓవర్లలో 10 పరుగులు ఇచ్చి 5 వికెట్లు సాధించడంతో మాన్ అఫ్ ద మ్యాచ్ నిలిచారు .అనంతరం టోర్నీ నిర్వాహకులు ముఖ్య అతిథులైనా చింతూరు ఎ ఎస్ పి బొడ్డు హేమంత్, టి డి పి మండల అధ్యక్షులు జే కె సి టి చైర్మన్ జమాల్ ఖాన్ , చింతూరు డి ఎఫ్ ఓ, భాస్కర విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ వేణు గోపాల్,కోచ్ సుబ్బు,సాలు సీనియర్ పాత్రికేయులు శౌకత్ , చంటి చేతులుమీదుగా విజేతలగా నిలిచిన జట్లకు విన్నర్ రన్నర్ కప్ లతో పాటు మొదటి బహుమతి గా రూ.50 వేలు ద్వితీయ బహుమతి రూ. 30వేలు – దాతల సహాయంతో అందించారు. టోర్నీ బెస్ట్ బ్యాటర్ గా ఆర్ జే స్ట్రైక్స్ నుండి గాంధీ 9 మ్యాచ్ లకు 245పరుగులు, బెస్ట్ బౌలర్ గా కే రమేష్ ఎ వి గూడెం 8ఇన్నింగసులకు 18 వికెట్లు, బెస్ట్ ఫీల్డర్ (క్యాచ్)దుర్గ ప్రసాద్ చింతూరు లైన్స్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ ఉదయ భాస్కర్ ఎ వి గూడెం, బెస్ట్ కీపర్ గాంధీ ఆర్ జే స్ట్రైక్స్ ,ఎమర్జింగ్ ప్లేయర్ సాకేత్ ఎ వి గూడెంకు బహుమతులు అందజేశారు.ఈ బహుమతి కార్యక్రమంలో సి సి ఎ కమిటి సభ్యులు గణేష్,ప్రదీప్ ,బుచ్చిరాజు,శంకర్, దసరద్,రాజేష్ రెడ్డి,బిట్టు,గంగారాజు, దుర్గ,హరి,షాహిద్,హాసన్ అలీ,కిషోర్,అలీ ,స్టీఫెన్,గణేష్ గడ్డ,ప్రశాంత్,ప్రవీణ్,రాజు, రాకేష్ ,హర్ష,తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి ఉపయోగపడాలి

**-సిఐ గోపాలకృష్ణ**



**టీ.మీడియా,జనవరి10,చింతూరు:**డ్రైవింగ్ లో ప్రావీణ్యం సాధించి లైసెన్సులు పొంది సమాజానికి ఉపయోగపడాలని సిఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు.చింతూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది యువకులకు సిఆర్పిఎఫ్ డి/42 కమాండెంట్ ధరం ప్రకాష్, ఇన్స్పెక్టర్ కేస్ మాథ్యూ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద నిరుద్యోగులైన గిరిజన యువకులకు డ్రైవింగ్ లో శిక్షణ ఇప్పించి వారికి ఎల్ ఎల్ ఆర్ లైసెన్సులు శనివారం అందజేశారు . ఈ సందర్భంగా సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఎల్ ఎల్ ఆర్ లైసెన్సులను యువకులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సీఆర్పీఎఫ్ ఇచ్చిన ఎల్ ఎల్ ఆర్ ను సక్రమంగా వినియోగించుకొని, డ్రైవింగ్లో ప్రావీణ్యత సంపాదించాలని, లైసెన్సులు కూడా తీసుకొని, డ్రైవింగ్ చేసి తమ జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని కోరారు. గంజాయి, అమ్మడం, రవాణా చేయటం, చేసే వారికి సహకరించటం నేరమని గోపాలకృష్ణ పేర్కొన్నారు. అలాగే సంక్రాంతి సందర్భంగా పేకాట,జూదం, గుండాట, బెట్టింగులకు, వివిధ పందాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండలంలోని ఏజీ కోడేరు గ్రామంలో3, చింతూరులోని 4గురుకి,కన్సులూర్ గ్రామంలో 3గురుకి, చట్టి గ్రామంలో 6 గురికి, చూటూరు గ్రామంలో 4గురికి, రామన్నపాలెం గ్రామంలో ఒకరికి, రత్నాపురం గ్రామంలో ఒకరికి, కుమ్మూ ర్ గ్రామంలో ఒకరికి, కూనవరం మండలంలోని మురుమూరు గ్రామంలో ఇద్దరికీ ఎల్ ఎల్ ఆర్ లైసెన్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ డి/42 తదితర సిబ్బంది పాల్గొన్నారు.





## లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పరిశీలన చేసిన ఎమ్మెల్యే

**టీ.మీడియా,జనవరి10, అశ్వాపురం:** మండలంలోని 1,2 మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, రైతులకు ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్ట్‌ను ఆలస్యం లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలనిఆదేశించారు.ప్రస్తుత దశలో జరుగుతున్న పనుల వివరాలను ఎమ్మెల్యేకు అధికారులు వివరించగా, అన్ని అడ్డంకులను అధిగమిస్తూ మార్చి నెలాఖరు నాటికి పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పూర్తయితే పరిసర గ్రామాల రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**టీ మీడియా, జనవరి 10 ,అశ్వాపురం :** ఈరోజు అశ్వాపురం మండలం,అశ్వాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ మరియు ఉప సర్పంచ్ తుళ్లూరు ప్రకాష్ రావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగినది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అశ్వాపురం గ్రామపంచాయతీలో పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ కూడా ఇందిరా మహిళా శక్తి చీరకు అర్హులే మరియు ప్రతి మహిళ కూడా మహిళ సంఘంలో కచ్చితంగా ఉండాలి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హత గల కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, రహదారులు, తాగునీటి సమస్యలు, విద్యుత్ వసతులు వంటి అంశాలను పరిశీలించి త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాగంసరిత,వేములపల్లి హసీత,గుర్రం త్రివేణి,కొర్సా ముత్తమ్మ,చింతల అనుపమ,బానోత్ పద్మ,చెట్టిపల్లి రమాదేవి, మొర్సనేని చంద్రకళ, వివోఏలు, సంఘ సభ్యులు,డోక్రా మహిళలు, గ్రామపంచా సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.





## పార్థివదేహాలకు నరేష్ రెడ్డి యువసేన, నివాళులు

**టీ.మీడియా,జనవరి10, తిరుమలాయపాలెం** :మండల పరిధిలోని సుబ్లేడు గ్రామ వాసులు బేతమళ్ళ బొందమ్మా తాళ్ల సావిత్రమ్మ అకాల మరణానికి చింతిస్తూ, వారి పార్థివా దేహాలకు నివాళు లు అర్పించిన,రామసహాయం నరేష్ రెడ్డి యువసేన, గ్రామ సర్పంచ్ సంగబత్తులబిస్వాతి



సుమన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వర్డ్ మెంబర్ గండ మల్ల పద్మ సూరయ్య గండమల్ల అభిలాష్ బాబు గంధసిరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్ లు, బత్తుల వెంకటనారాయణ, భూక్యా వీరన్న, దోమల్ల లక్ష్మయ్య, మాజీ వార్డు సభ్యులు, గుంజ యలమంద,గండమళ్ళ సుందర్ రావు,గంధసిరి సతీష్, గంధసిరి శ్రీకాంత్,మోటమరి లింగయ్య,మెట్టు మధు, కామల్ల రామన్న, తదితరులు పాల్గొన్నారు.

## రైతు గుర్తింపు కార్డుకు ఆన్‌లైన్ చేసుకోవాలి- ఏవో

## నేడు ఆఖరి తేదీ



**టీ మీడియా,జనవరి10, సింగరేణి (కారేపల్లి) :** భూమి పట్టాదార్ పాసు పుస్తకం కలిగిన రైతులు తప్పసరిగా రైతు గుర్తింపు కార్డుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బీ.అశోక్‌కుమార్ తెలిపారు. అన్ లైన్ దరఖాస్తుకు ఆదివారం తుది గడువు అని తెలిపారు. రైతులు పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో పాటు ఆధార్‌కు అనుసంధానించిన సెల్ పోన్ ను సమీపంలోని మీ సేవ సెంటర్‌కు వెళ్ళి రైతు నమోదు పక్రియ ను పూర్తి చేసుకోవాలని కోరారు. పీఎం కిసాన్ నగదు పైకం జమ కావటానికి ఇతర ప్రభుత్వ పథకాల వర్తింపు రైతు గుర్తింపు కార్డు తప్పని సరి అని అన్నారు. రైతులు తప్పని సరిగా రైతు నమోదుకు ఆన్‌లైన్ చేసుకోవాలనికోరారు.

## మేడారంలో

ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. చిన్నపిల్లల మందుల దగ్గరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జనవరి 25వ తేదీ నుంచి అన్ని వైద్య శిబిరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్అబశ్రీశ్రీ నాయక్‌ను మంత్రి ఆదేశించారు

## దారుణ హత్య



రూమ్‌కి వెళ్లే క్రమంలో జీవీ మాల్ వద్ద ఆమెపై దాడి చేసిన వ్యక్తులు కత్తులతో అతి కిరాతకంగా పొడిచి హత్య చేశారు. అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఘటనపై కేసు నమెదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి చెందిన బి. నరసింహా రావు అనే ఆర్ ఎంపీడాక్టర్, ప్రమీల ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల 2015లో వీరు విడిపోయి వేరువేరుగా ఉంటున్నారు. అయితే వీరు విడిపోవడానికి ముందు పాల్వంచలోని శ్రావణ్ అనే వ్యక్తి ఇంట్లో రెంట్‌కు ఉన్నారు. ఆ సమయంలో వీరితో శ్రావణ్‌కు పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలోనే ప్రమీల మధ్య వర్తిగా ఉండి శ్రవణ్‌కు డబ్బులు ఇప్పించింది. అయితే అవి తిరిగివ్వాలని ప్రమీల అడగ్గా.. నువ్వా నాతో ఉంటేనే ఇచ్చిన డబ్బులు తిరిగి ఇస్తానని శ్రవణ్ ఆమెను గత కొన్నాళ్లుగా వేధిస్తున్నాడని.. ఆమె భర్త ఆరోపించాడు. ఈ విషయంపై ఆమె పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్టు తెలిపాడు.అయితే ఆ శ్రవణే తన భార్యను హత్య చేసి ఉంటాని భర్త నరసింహారావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇక బాధితురాలి భర్త ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకన్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలంలోని సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో పడ్డారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా..?

- **ఎస్పీ రోహిత్ రాజు సూచనలు**

**టి మీడియా,జనవరి 10, కొత్తగూడెం**

సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా ఇండ్లకు తాళం వేసి దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేసే వారికి ఎస్పీ రోహిత్ రాజు పలు కీలక సూచనలు చేశారు. పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు బయటికెళ్లే వారు ముందు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. పండుగ సెలవులకు చాలా మంది కుటుంబ సమేతంగా ఊర్లకు వెళ ్తంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే అవకాశముందని హెచ్చరించారు. ప్రయాణానికి ముందే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందిస్తే, పెట్రోలింగ్‌లో భాగంగా సిబ్బంది ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందని చెప్పారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదన్నారు. బ్యాంకు లాకర్లలో లేదా ఇతర సురక్షత ప్రాంతాల్లో భద్రపరుచుకోవడం ఉత్తమమన్నారు. మీ ఇళ్ల భద్రతకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, అత్యవసర సమయంలో వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు.



### కోడి పందాలు, పేకాట వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. శనివారం ఎస్పీ ఒక ప్రకటనను విడుదల చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దుగా గల జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పనిచేసే అధికారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

# మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- **క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేసిన వేజెండ్ల సాయికుమార్**

**టి మీడియా,జనవరి 10,ఎర్రుపాలెం**

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని భీమవరం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వివిఆర్ జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణ నందు మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. భీమవరం ఫ్రెండ్స్ యూత్ టీమ్ క్రీడాకారులకు జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెజెండ్ల సాయి కుమార్ క్రికెట్ కిట్టును క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకటక్రిష్ణారావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ వంగల నాగేశ్వరరావు, యరమల



శ్రీనివాసరెడ్డి, అనుమోలు శ్రీదేవి, యరమల వెంకటనర్సమ్మ, జంగా నిర్మల, వేమిరెడ్డి బాలమ్మ, దివ్వెల శేషగిరి, సామినేని సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## బొమ్మ విద్యా సంస్థల్లో సంక్రాత్రి సంబరాలు

**టి మీడియా,జనవరి 10, ఖమ్మం**:స్థానిక బొమ్మ విద్యా సంస్థలల్లో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిపినారు. ఈ సందర్భముగా కళా శాలలో ఎర్పాటుచేసిన సంక్రాంతి వేడుకలను చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు , ట్రెజరర్ బొమ్మ లక్ష్మీరాజ్యం , సెక్రటరి ఉదారు శ్రీధర్, మాదవి ,వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్, అనూష బోగి మంటలను వెలిగించి ప్రారంబించినారు. సంక్రాంతి వేడుకలు మన ఆచారాలు, సంక్రాంతి విషిష్టతను గురించి విద్యార్థులకు తేలియపరిచినారు . ఈ కార్యక్రమంలో విద్యారులు ఆట, పాటలతో కళాశాల ఆవరణమం త సంక్రాంతి శు భాకాంక్షల తో విరిసిల్లింది.

